## క్లుప్తంగా

### సీఎం జగన్ పేరిట ప్రత్యేక పూజలు



పైడితల్లి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

**నరసన్నపేట:** ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని, నరసన్నపేటలో ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్ గెలవాలని కోరుతూ స్థానిక పైడితల్లి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం ప్రత్యేక పూజలు చేయించారు. ప్రచారం కోసం ముద్రించిన ప్రచారం పత్రాలకు పూజలు నిర్వహించారు. పార్టీ నాయకులు పాగోటి రాజారావు, ముద్దాడ అప్పలనాయుడు, తమడాన బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల ప్రతిభ



సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేస్తున్న విశ్వనాథ్ బరోడా

**పాతపట్నం:** ఏపీ ఒడియా ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి ఒడియా టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఎంఈఓ బొయిన శ్రీధర్ తెలిపారు. మండలంలోని బూరగాం ఒడియా యూపీ పాఠశాలలో ఏపీ ఓడియా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు విశ్వనాథ్ బరోడా, ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ప్రహల్లాద పుల్లాయ్ పర్యవేక్షణలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఒడియా మాధ్యమంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. చిన్నలోగిడి ఒడియా ఎంపీపీఎస్‌కు చెందిన విద్యార్థి మనోజ్ స్వైన్ ప్రథమ, పాతపట్నం ఒడియా ఎంపీపీ స్కూల్‌కు చెందిన సూచిత లిమాకు ద్వితీయ, చంగుడి ఒడియా ఎంపీపీఎస్‌కు చెందిన సంతోషి పటోజోషి తృతీయ స్థానం సాధించారన్నారు. ఉపాధ్యాయులు భీమ్‌సెన్ పండా, గణేష్ బరోడా, ఎ.జనార్దనరావు, వినోదిని దేవి, హరి బిస్వాల్, మోనిషా జెన్నా, తోరిలో చన్ పోల్‌లైన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### ఏకగ్రీవంగా ఏపీటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక



కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న చింతాడ దిలీప్‌కుమార్

**పోలాకి:** ఏపీటీఎఫ్ (1938) మండల శాఖ కార్యవర్గం శనివారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘ రాష్ట్ర సహాధ్యక్షుడు చింతాడ దిలీప్‌కుమార్ తెలిపారు. పిన్నింటిపేటలో జరిగిన సమావేశంలో గౌరవ అధ్యక్షుడిగా నేతేటి వల్లన్నాయుడు, గౌరవ సలహాదారులుగా కాతారయ్యన్నాయుడు, ఎం.ఎల్.నాయుడు, యారబాటి రామారావు, అధ్యక్షుడిగా మూల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా సనపల శ్రీధర్, సహాధ్యక్షుడిగా సింగూరు రాజ్‌కుమార్, అదనపు కార్యదర్శిగా బొడ్డేపల్లి వెంకటరత్నగిరి, ఉపాధ్యక్షులుగా మల్ల గోవిందరాజులు, కింతలి అన్నపూర్ణ, కార్యదర్శులుగా మూల నరేష్, కోట వరలక్ష్మి, పూడి శ్రీధర్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా బుక్కూరు వెంకటేశ్వరరావు, పరిశీలకునిగా బుడుమూరు నవీన్ వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని అభినందించారు. సీపీఎస్ విధానం రద్దు చేసే దిశగా రాజకీయ పార్టీలు మానిఫెస్టోలో చేర్చి హామీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### పరామర్శ..



సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

**పొందూరు:** పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గంగిరెడ్ల సత్యనారాయణ ఆదివారం మృతి చెందారు. సత్యనారాయణ సతీమణి, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ ఉమాదేవిని స్పీకర్ తమ్మినేని సీతారాం పరామర్శించారు. సత్యనారాయణ కుటుంబ సభ్యులను ఓదార్చారు. సత్యనారాయణ మృతి పార్టీకి తీరని లోటన్నారు. పరామర్శించిన వారిలో పప్పల వెంకటరమణమూర్తి (మున్నా), జామి వెంకటరమణ, గాడు నాగరాజు, గుడ్ల మోహన్, వడగ పద్మావతి, కూన రమణమ్మ, అనకాపల్లి రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

### ఘనంగా సత్యసాయి మందిర వార్షికోత్సవం

**కొత్తూరు:** మండల కేంద్రంలోని సత్యసాయి మందిరం 13వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. భక్తిగీతాలు ఆలపించారు. సత్యసాయి సేవా సమితి జోనల్ కన్వీనర్ పి.అప్పలనాయుడును సత్కరించారు. బాల వికాస్ జోనల్ కన్వీనర్ కోరాడ వెంకటరమణ, సేవా సమితి ప్రతినిధులు సాయి సురేష్, భగవాన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



జలుమూరు: కరకవలస కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



సరుబుజ్జిలి: పాతపాడులో ప్రచారం నిర్వహిస్తున్న పేరాడ రమేష్



జలుమూరు: మర్రివలసలో ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన పద్మప్రియ

# ప్రజాసంక్షేమమే అజెండా



కొత్తూరు: డెప్పిగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



సారవకోట: గుమ్మపాడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



పొందూరు: స్పీకర్ తమ్మినేని సీతారాంకు తిలకం దిద్దుతున్న మహిళలు

- పేదల ప్రభుత్వాన్ని ఆదరించండి
- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి

**పొందూరు:** ప్రజాసంక్షేమమే వైఎస్సార్‌సీపీ అజెండా అని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని గోరింట గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. జై జగన్, జై సీతారాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజలంతా ఆత్మాభిమానంతో, గౌరవంగా జీవించేలా సంక్షేమ పథకాలను నేరుగా ఖాతాల్లో వేశామన్నారు. మరలా ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల లక్ష్మణరావు (రామారావు), జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బాడాన సునీల్‌కుమార్, జేఏసీ కన్వీనర్ బాడాన వెంకట కృష్ణారావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లాన సూర్యారావు, చింతా ప్రసాదరావు, గుడ్ల మోహన్, రామినాయుడు, పైడి రాణాప్రతాప్ పాల్గొన్నారు.

**మరోసారి ఆదరించండి..**

**సారవకోట:** రానున్న సాధారణ ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్నాయని, పేదల కోసం మేలు చేసే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ప్రజలను కోరారు. మండలంలోని గుమ్మపాడు పంచాయతీలోని గుమ్మపాడు, అక్కివలస, అగదల, గోపాలపురం గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌తో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత కలగిన ప్రతీఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ మాట్లాడుతూ ప్రతీనెలా ఒకటో తేదీన అవ్వాతాతలకు ఇంటింటికీ వెళ్లి గ్రామ వాలంటీర్లు పింఛన్ అందించేవారని, దీనిని టీడీపీ నాయకులు అడ్డుకున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, మాజీ జెడ్పీటీసీ ధర్మాన పద్మప్రియ, ధర్మాన రామదాసు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, సచివాలయ జేఏసీ కన్వీనర్ నక్క తులసీదాస్, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, సర్పంచ్‌లు కొండాల బాబూరాబు, బాడాన కృష్ణారావు, శంకర బాబు, పార్టీ ప్రచార కార్యదర్శి నిక్కు రాజశేఖర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**పార్టీలో చేరిన మాజీ వైస్ సర్పంచ్..**

అక్కివలస గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఇలపండ లక్ష్మణరావు వైఎస్సార్‌సీపీ చేరారు. లక్ష్మణరావును ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.

**ధర్మ యుద్ధంలో జగనన్న వైపు నిలబడండి..**

**జలుమూరు:** ధర్మయుద్ధంలో జగనన్న వైపు నిలబడి మళ్లీ సంక్షేమ ప్రదాతకు పట్టం కట్టాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. కరకవలస, కరకవలస కాలనీ, మర్రివలస, శ్రీమనారాయణపురం గ్రామాల్లో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచారం చేపట్టారు. జగనన్నపై అన్ని వర్గాల ప్రజల్లో రోజురోజుకూ ప్రదారణ పెరుగుతోందని, ఇదిచూసి ఓర్వలేని కూటమి నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, వైఎస్సార్‌సీపీ నాయకులు ధర్మాన రామదాస్, ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.రమణి, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, అల్లాడ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షులు ఎం.శ్యామలరావు, పి.రాజప్పలనాయుడు, స్థానిక నాయకులు సీపాన మోహన్‌రావు, బగ్గు లక్ష్మణరావు, బొంగు గోవిందరావు, పల్లి రమణ, సురవరపు సూర్నాయుడు, మండల సలహాదారుడు పైడి విఠలరావు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్ తదితరులు పాల్గొన్నారు.

**గిరిజన గ్రామాల్లో విశేష స్పందన**

**కొత్తూరు:** గిరిజన పక్షపాతి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి పట్టంకట్టాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి కోరారు. మండలంలోని గొట్టిపల్లి పంచాయతీ డెప్పిగూడ, చీపురుపల్లి, కొత్తగూడ, కాకరగూడ, పుల్లగూడ గిరిజన గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఐదేళ్లల్లో గిరిజనుల సమగ్రాభివృద్ధి కోసం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి పథకాలను వివరించారు. గిరిజనలు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు మంజూరు చేశామన్నారు. ఈ పట్టాలకు రైతు భరోసా పథకం మంజూరుతోపాటు వ్యవసాయ రుణాలు అందించామన్నారు. గిరిజన గ్రామాలకు సీసీ రోడ్లు వేశామన్నారు. వైద్యం, విద్య వంటి సేవలు అందించామన్నారు. ఐటీడీఏ ద్వారా గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచేందుకు వ్యక్తిగత రుణాలతోపాటు పలు రకాల పథకాలు సీఎం జగన్ అందజేసినట్లు చెప్పారు. గిరిజన గ్రామాల్లో ఎమ్మెల్యేకు నీరాజనం పలికారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, కలమట రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి పంకజ్‌దాస్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**ఘన విజయం అందించాలి**

**సరుబుజ్జిలి:** మండలంలోని తెలికిపెంట, పాతపాడు, యరగాం, చినకాగితాపల్లి, సరుబుజ్జిలి, విజయరాంపురం, గోనెపాడు, కొత్తకోట, కొండవలస, బప్పడాం గ్రామాల్లో శ్రీకాకుళం వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ సోదరుడు రమేష్ ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఆమదాలవలస ఎమ్మెల్యే అభ్యర్థి, స్పీకర్ తమ్మినేని సీతారాంను, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కొవిలాపు చంద్రశేఖర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# సైనికుల్లా పనిచేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- వైఎస్సార్‌సీపీ శ్రేణులకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపు

**కొత్తూరు:** రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం కోసం పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కోరారు. మండలంలోని కుంతమానుగూడ గ్రామంలో ఎంపీపీ సవర సావిత్రి నివాసం వద్ద ఎంపీపీతోపాటు పార్టీ శ్రేణులతో ఆదివారం మాట్లాడారు. జగన్ మోహన్ రెడ్డిని మరోసారి సీఎంను చేసేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. సీఎం జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలని కోరారు. ఎన్నికల్లో తమవంతు పూర్తి స్థాయిలో కష్టపడి పని చేస్తామని ఎంపీపీ సావిత్రి, పార్టీ నాయకుడు రమేష్ తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, కలమట రమేష్, జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, ప్రచార కార్యదర్శి పంకజ్ దాస్, వనము లక్ష్మీనారాయణ, అగతమూడి నాగేశ్వరరావు, సంజీవరావు పాల్గొన్నారు.

### ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



పింఛన్ అందజేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్

**ఆమదాలవలస రూరల్:** మండలంలో తొగరాం గ్రామ సచివాలయం పరిధిలో గల కొత్తవలస గ్రామానికి చెందిన పేడాడ సత్యానంద్ అనారోగ్యంతో శ్రీకాకుళంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈయనకు వృద్ధాప్య పింఛన్‌ను గ్రామ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ వానపల్లి ఉపేంద్రకుమార్ ఆదివారం ఆస్పత్రికి వెళ్లి అందజేశారు.

### నేడు స్పీకర్ ఎన్నికల ప్రచారం

**సరుబుజ్జిలి:** మండలంలోని మూలసవలాపురం పంచాయతీలో శాసనసభ స్పీకర్, ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తమ్మినేని సీతారాం ఉదయం 8 గంటల నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రచారానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

### 98.62 శాతం పింఛన్ల పంపిణీ

**హిరమండలం:** వైఎస్సార్ పింఛన్ కానుక పథకం ద్వారా మండలంలోని 13 సచివాలయాల పరిధిలో 98.62 శాతం మేర పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ స్వారూపారాణి ఆదివారం తెలిపారు. మండలంలో 6016 మంది లబ్ధిదారుల్లో 5933 మందికి ఇప్పటికే పింఛన్లు అందజేశామన్నారు. జిల్లాలో పింఛన్ల పంపిణీలో ఆరో స్థానంలో నిలిచినట్లు తెలిపారు.

# సరిహద్దులో ముమ్మర తనిఖీలు



కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

**పాతపట్నం:** ఆంధ్ర–ఒడిశా సరిహద్దులోని పాతపట్నం, మెళియాపుట్టి మండలం వసుంధర చెక్‌పోస్టుల వద్ద ముమ్మరంగా వాహన తనిఖీలు చేపడుతున్నామని పాతపట్నం సీఐ నల్లి సాయి తెలిపారు. పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ సరిహద్దు చెక్‌పోస్టులో ఆదివారం వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేపట్టినట్లు తెలిపారు.

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఒడిశా నుంచి వచ్చే వాహనాలు, ఆంధ్ర నుంచి వెళ్లే వాహనాలను పరిశీలించామన్నారు. డబ్బులు, మద్యం, గంజాయి వంటివి అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నామన్నారు.

### నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

**నరసన్నపేట:** పోలాకి రోడ్డులోని ఎస్ఎల్‌వీడీ కల్యాణ మండపంలో సోమవారం నరసన్నపేట, పోలాకి మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ ఆరంగి మురళి, పోలాకి మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ముద్దాడ బైరాగినాయుడులు ఆదివారం తెలిపారు. ఉదయం 9 గంటల కల్లా అందరూ చేరుకోవాలని కోరారు. పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య హాజరఅవుతారన్నారు. రెండు మండలాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

# వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం



మాట్లాడుతున్న చిన్నంనాయుడు

**ఆమదాలవలస:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులంతా పనిచేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, పార్టీ నాయకుడు బోర చిన్నంనాయుడు పిలుపునిచ్చారు. ఆమదాలవలస మున్సిపాలిటీ, శ్రీకాకుళం రూరల్ మండలంలోని 6, 7వ వార్డులు చింతాడ, నందగిరిపేట, మన్నయ్యపేట తదితర గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో పార్టీ నాయకుడు బోర రమణయ్య అధ్యక్షతన ఆదివారం సాయంత్రం మన్నయ్యపేట సమీపంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. టీడీపీ నాయకులు మోసపూరిత హామీలు, మాటలతో మళ్లీ మోసం చేసేందుకు గ్రామాల్లోకి వస్తున్నారన్నారు. వారి మాటలు నమ్మవద్దన్నారు. గ్రామాలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. పార్టీ నాయకుడు, మాజీ కౌన్సిలర్ చింతాడ వెంకటరమణ, సనపల రాజు, గుండ లక్ష్మణరావు, ముచ్చ జగన్నాథం, అల్లు జగ్గారావు, బలగ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏళ్లనాటి కల.. తీరిన వేళ

- మాకివలసలో రూ.60 లక్షలతో అభివృద్ధి పనులు
- తాగునీరు సౌకర్యం కల్పన
- మురుగునీటి కాలువల నిర్మాణం



తాగునీటి కుళాయి



డ్రైనేజీలపై ఏర్పాటు చేసిన పలకలు



సిమెంట్ రోడ్డు



రచ్చబండ

ఊరు మారింది

**సారవకోట:** మండలంలోని అలుదు పంచాయతీ మాకివలసలో ఎన్నో ఏళ్ల నుంచి తీరన పలు సమస్యలు వైఎస్సార్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత తీరాయి. సుమారు 1,200 మంది జనాభా గల ఈ గ్రామంలో దశాబ్దాల కాలం నుంచి తాగునీటి సమస్యను ఇక్కడి ప్రజలు ఎదుర్కొన్నారు. వేసవిలో తాగునీటి కోసం కిలో మీటరు కంటే దూరంలో ఉన్న వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి తెచ్చుకునేవారు. అటువంటి గ్రామంలో వైఎస్సార్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్ని విధాలా అభివృద్ధి చేశారు. రూ.7 లక్షలతో తాగు నీటి పథకంలో భాగంగా ప్రతీ ఐదు ఇళ్లకు ఒక కుళాయిని ఏర్పాటు చేశారు. రూ 33 లక్షలతో మురుగు నీటి కాలువలు, వాటిపై పలకల నిర్మాణం చేపట్టారు. రూ 5 లక్షలతో 200 మీటర్ల సిమెంట్ రోడ్డు, రూ.3 లక్షలతో 800 మీటర్ల మేర శ్మశానానికి రోడ్డు నిర్మాణం చేశారు. రూ.5 లక్షలతో 7 చోట్ల ర్యాంప్‌లు ఏర్పాటు చేపట్టారు. రచ్చబండ నిర్మాణం, గ్రామంలో 152 మందికి ప్రభుత్వం ప్రతి నెలా పింఛన్లు అందజేస్తోంది. చిన్న గ్రామమైనప్పటికీ ప్రభుత్వం లక్షల రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టింది. గ్రామంలో ఎన్నో ఏళ్ల నుంచి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభించింది.

# ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



మాట్లాడుతున్న సీఐ వేణుగోపాలరావు

**హిరమండలం:** సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలు సహకరించాలని కొత్తూరు సీఐ ఆర్.వేణుగోపాలరావు అన్నారు. మండలంలోని కొండరాగోలు ప్రజలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలుంటే అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. హిరమండలం ఎస్సై జి.నారాయణస్వామి ఉన్నారు.